# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 04-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:169 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## ఎలా వస్తానో చెప్పను..

ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహం ఈ నెల 24వ తేదీన పాలకొల్లులో జరగనుంది. ఈ నేపథ్యంలో మంత్రి ప్రముఖులను స్వయంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన బుధవారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌కు వెళ్లారు. అక్కడ నందమూరి బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి, తన కుమార్తె వివాహానికి రావాలని కోరుతూ శుభలేఖను అందించారు.

# టీడీపీ చాలామందికి అవకాశాలు కల్పించింది

- అద్భుతమైన పార్టీ టీడీపీ.. అలాంటి పార్టీని దెబ్బతీశారు!: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- అలాంటి పార్టీ ఈరోజు తెలంగాణలో సమస్య ఎదుర్కొంటోందన్న సీఎం
- ప్రకృతి తప్పకుండా శిక్షిస్తుందన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో మనుగడ సాగించలేదు
- కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు



**హైదరాబాద్,సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో మనుగడ సాగించలేదని, పూర్తిగా కనుమరుగవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ విషయంలో కేసీఆర్ అనుసరించిన వైఖరే బీఆర్ఎస్ పతనానికి కారణమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు."తెలుగుదేశం పార్టీ ఒక అద్భుతమైన పార్టీ. ఎందరికో అవకాశాలు కల్పించిన పార్టీ. కొందరు చేసిన కుట్రల వల్ల ఆ పార్టీ ఈ రోజు తెలంగాణలో సమస్యలు ఎదుర్కొంటోంది. ఇన్ని దుర్మార్గాలకు పాల్పడిన మీరు (కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి) ఇక ఎలా మనుగడ సాగిస్తారు? ప్రకృతి ధర్మం అనేది ఉంటుంది. అది మిమ్మల్ని శిక్షిస్తుంది" అని అన్నారు.ఒకప్పుడు ఏ పార్టీని బతకనీయకుండా, ఎవరూ రాజకీయం చేయకూడదని అక్రమ కేసులు పెట్టిన వారు ఇప్పుడు వారిలో వారే తన్నుకు చస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని అన్నారు. వారిని ఎవరూ కొట్టాల్సిన అవసరం లేదని, వారే ఒకరినొకరు కొట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. విపరీతంగా అవినీతి సొమ్ము పోగుబడటంతో, పంపకాల విషయంలో కుటుంబ పంచాయతీ బయటపడిందని ఆయన అన్నారు.




## కాళేశ్వరం నివేదికపై స్టేకు హైకోర్టు నో

- కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేసిన మాజీ అధికారి
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్
- నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు
- సాక్షిగా పిలిచి నివేదికలో ఆరోపణలు చేశారని ఆవేదన

**హైదరాబాద్,సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఈ నివేదికను నిలిపివేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నివేదికపై తక్షణమే స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఎస్కే జోషి, ఘోష్ కమిషన్ నివేదిక తన హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు.



## సట్లెజ్ నదికి వరద ముప్పు

- పాకిస్థాన్‌కు భారత్ ముందస్తు హెచ్చరిక
- భారీ వర్షాలతో డ్యామ్‌ల నుంచి అదనపు నీటి విడుదల
- మానవతా దృక్పథంతోనే ఈ సమాచారం అందజేత
- ప్రాణ, ఆస్తి నష్టం నివారించడమే లక్ష్యమని వెల్లడి

**సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

ద్వైపాక్షిక ఒప్పందాలు నిలిచిపోయినప్పటికీ, మానవతా దృక్పథంతో భారత్ మరోసారి పాక్‌కు ముందస్తు హెచ్చరికలు చేసింది. ఉత్తర భారతదేశంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సట్లెజ్ నదికి బుధవారం తీవ్ర వరదలు వచ్చే అవకాశం ఉందని పొరుగు దేశమైన పాకిస్థాన్‌ను ముందస్తుగా హెచ్చరించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ద్వారా ఇస్లామాబాద్‌కు నిన్న అధికారికంగా సమాచారం అందించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## పండగల వేళ ప్రయాణికులకు ఊరట..



- దసరా, దీపావళి పండగల నేపథ్యంలో ప్రత్యేక రైళ్ల పొడిగింపు
- అక్టోబరు నుంచి నవంబరు నెలాఖరు వరకు అదనపు సర్వీసులు
- తిరుపతి-షిర్డీ, నరసాపురం-తిరువణ్ణామలై రైళ్ల పొడిగింపు

**అమరావతి,సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

రాబోయే దసరా, దీపావళి పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. పండగల సమయంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు పలు మార్గాల్లో నడుస్తున్న వారాంతపు ప్రత్యేక రైళ్ల సేవలను నవంబరు నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయంతో పండగలకు సొంత ఊళ్లకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారికి ప్రయాణం సులభతరం కానుంది.తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీకి రాకపోకలు సాగించే ప్రత్యేక రైలు (07637/07638) సేవలను నవంబరు 24 వరకు అందుబాటులో ఉంచనున్నారు. అదేవిధంగా, నరసాపురం నుంచి తిరువణ్ణామలై మధ్య నడిచే ప్రత్యేక రైలు (07219/07220) కూడా అక్టోబరు 5 నుంచి నవంబరు 24 వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

## 428 బార్లకు రీ నోటిఫికేషన్

- నూతన బార్ పాలసీ 2025 - 28 కింద డ్రా ఆఫ్ లాట్స్ విధానంలో లైసెన్సుల మంజూరు
- ఈ నెల 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 15వ తేదీ ఉదయం జిల్లా కలెక్టరేట్‌లలో లాటరీ నిర్వహించి లైసెన్సుదారులను ఖరారు చేయనున్న అధికారులు




**అమరావతి,సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న 432 బార్ల (428 ఓపెన్, 4 రిజర్వు) లైసెన్సుల జారీకి ఎక్సైజ్ శాఖ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసింది. నూతన బార్ పాలసీ 2025 %-% 28 ప్రకారం డ్రా ఆఫ్ లాట్స్ విధానంలో లైసెన్సులు మంజూరు చేయనున్నారు.గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా 924 బార్ల (840 ఓపెన్, 84 రిజర్వు) లైసెన్సు జారీకి నోటిఫికేషన్ విడుదల

## ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్‌కు కవిత రాజీనామా

### సంతోష్ వల్ల బీఆర్ఎస్‌కు చెడ్డ పేరు వచ్చిందన్న కవిత

- హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత
- రేవంత్ కు హరీశ్ లొంగిపోయారన్న కవిత
- నాశనం చేయడమే హరీశ్ పని అని మండిపాటు
- కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీస్తున్నారని వ్యాఖ్య
- హరీశ్ బబుల్ షూటర్ అని ఎద్దేవా



**హైదరాబాద్,సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కేసీఆర్ తనయ కవిత సంచలన ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ మేరకు తన నిర్ణయాన్ని వెలువరించారు. తన రాజీనామా లేఖలను మీడియా ముఖంగా చూపించారు.ఇదే సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావుపై ఆమె నిప్పులు చెరిగారు. హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లొంగిపోయారని ఆరోపించారు. రేవంత్, హరీశ్ ఇద్దరూ ఒకే విమానంలో ఢిల్లీకి వెళ్లారని... ఆ ప్రయాణంలో రేవంత్ కాళ్లను హరీశ్ పట్టుకున్నారని చెప్పారు. ఆ ప్రయాణం తర్వాత హరీశ్ పూర్తిగా మారిపోయారని... రేవంత్ కు లొంగిపోయారని, ఆ తర్వాతే కుట్రలకు తెరలేచిందని తెలిపారు. నాశనం చేయడమే హరీశ్ రావు పని అని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీసి పార్టీని చేజిక్కించుకునే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. సంతోష్ రావు చేసిన పనుల వల్ల బీఆర్ఎస్ కు చెడ్డ పేరు వచ్చిందని కవిత అన్నారు. కూరలో ఉప్పు, చెప్పులో రాయి వంటి వాడు సంతోష్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ

- మీ గొడవల్లోకి నన్ను లాగొద్దు
- కవిత ఆరోపణలపై రేవంత్ స్పందన
- ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక తాను ఎందుకుంటానన్న రేవంత్



**హైదరాబాద్,సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య అంతర్గత పోరు ముదిరి ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులు చేసుకునే పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఒక కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని, అవినీతి సొమ్ము పంపకాల విషయంలోనే ఆ పార్టీలో కుమ్ములాటలు జరుగుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## యుద్ధానికి మూలకారణాలను తొలగించాలి

- ఒకవైపు శాంతి మంత్రం.. మరోవైపు అస్త్రాల ప్రదర్శన.
- ప్రపంచానికి షీ జిన్‌పింగ్ శాంతి సందేశం




**సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

ప్రపంచాన్ని నివ్వెరపరిచేలా చైనా తన సైనిక శక్తిని ప్రదర్శించింది. రెండో ప్రపంచ యుద్ధంలో సాధించిన విజయానికి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్‌లో అట్టహాసంగా సైనిక పరేడ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తొలిసారిగా హైపర్‌సోనిక్ క్షిపణులు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్ వంటి అత్యంత అధునాతన ఆయుధాలను బహిరంగంగా ప్రదర్శించి తన సైనిక సత్తాను చాటుకుంది.

## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

- పలు జిల్లాల్లో రాగల 24 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ



**అమరావతి,సెప్టెంబర్03,(నిజం చెప్పుతాం)**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో రాగల 24 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈ రోజు తీవ్ర అల్పపీడనంగా మారిందని తెలిపింది.అల్పపీడనం ఒడిశా వైపు కదులుతోందని వివరించింది.

# తంగడపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి బోధనభ్యాస సామాగ్రి మేళ





చౌటుప్పల్,సెప్టెంబర్3 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం మండల స్థాయి బోదనాభ్యసన సామగ్రి (ఎఫ్ఎల్ఎన్ -టిఎల్ఎం)మేళా నిర్వహించారు.ఈ మేళాలో మండలం లోని ప్రతి పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఉపాధ్యాయులు తమ బోధనలో వినూత్న పద్దతిలో అనేక ఉపకరణాలను తయారుచేసుకొని,విద్యార్థులకు ఆసక్తి కరమైన,మనసుకు హత్తుకుపోయే రీతిలో టిఎల్ఎం ఉపయోగిస్తున్నారు.ఇలాంటి అనేక ఉపకరణాలను తమ తమ స్టాల్ లలో ప్రదర్శించారు.ప్రతి సందర్శకునికి తమ టిఎల్ఎం గురించి వివరించారు.అత్యుత్తమ బోధనోపకరణములను ప్రదర్శించిన వారిని ఎంపికచేసి,జిల్లాలో జరగబోయే టిఎల్ఎం మేళా కు పంపించడం జరుగుతుంది.ఈ మేళా ప్రారంభఅతిథులు చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేకర్ రెడ్డి, ఎమ్మార్వో బి.వీరబాయి,ఎంపీడీవో బి.సందీప్,చౌటుప్పల్ ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి,సీఐ జి.మన్మధ కుమార్,ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ ఏ.ఇంద్ర సేనా రెడ్డి,మండల విద్యాధికారి ఈ.గురువా రావ్,ఏఎంఓ జాన్ అఫ్గాన్ మరియు కాంప్లెక్స్ హెడమాస్టర్లు శివ కుమార్, దుర్గయ్య,గిరిధర్ బాబు, సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులు,ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని,అన్ని అధునాతన పద్ధతులు,పరికరాలు,డిజిటల్ ఏఐ తో బోధన జరుగుతుందని,విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు.

# ఎంకరేజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోగణనాదుడికి కుంకుమ అర్చన



నర్సంపేట 03 సెప్టెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్ ):నర్సంపేట పట్టణం శాంతినగర్ లోని ఎంకరేజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు కుంకుమార్చన పూజని కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అందరూ సుభిక్షంగా ఉండాలని గణపతికి 108 రకాల ప్రసాదాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులతో పాటు కాలనీవాసులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



జడ్చర్ల సెప్టెంబర్ 3, (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 4 వార్డ్ లబ్ధిదారులకు గుజ్జల జంగమ్మ స్థలానికి గాను భూమి పూజ మరియు ముగ్గు వేయడం జరిగింది ఇందుకు గాను మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత మరియు మున్సిపల్ కమిషనర్ 10వ వార్డు కౌన్సిలర్ రాజు మరియు ఎర్ర ఆనంద్ కౌన్సిలర్ దేవా ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఆవుల రాఘవేందర్ మధు సుధన్ రెడ్డి పెద్ది బాలు వార్డ్ ఆఫీసర్ అంజి కృష్ణయ్య మల్లికార్జున్ 4 వార్డ్ కు రావడం జరిగింది లబ్ధిదారులు గుజ్జల జంగమ్మ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారుం

# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ...



తుర్కపల్లి, సెప్టెంబర్ 03(నిజం చెపుతాం) :దత్తాయపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన శివరాత్రి కవిత ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.గతంలో మృతురాలి భర్త శివరాత్రి కనకయ్య గుండె పోటుతో మృతి చెందగా వీరి ముగ్గురు ఆడ పిల్లలు అనాథ లయ్యారు విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండషన్ చైర్మన్ బీర్ల అనిత ఫౌండేషన్ తరపున 50 కిలోల బియ్యంను బుదవారం నాడు మృతి రాలి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,దేవరుప్పల బాలయ్య,కొడారి పరమేశ్,యువజన కాంగ్రెస్ నాయకులు,గొప్ప కొండల్ రెడ్డి,ధ్యాన బోయిన నరేష్,దొనకొండ రాజు,ఆకుల బాలక్రిష్ణ,పల్లపు రుక్మయ్య,మైసయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో మినీ వటర్ ప్లాంట్ కు భూమి పూజ





జడ్చర్ల సెప్టెంబర్ 3, (నిజం చెపుతాం) బుధవారం జడ్చర్ల మండలం రామస్వామి గుట్ట తాండ లో ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో గిరిజన మోర్చా నాయకులు మోహన్ నాయక్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో మినీ వాటర్ ప్లాంటుకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి కోసం మినీ వాటర్ ప్లాంట్ ను ఎంపి మంజూరు చేయించడం జరిగింది. రామస్వామి గుట్ట తండా గ్రామ ప్రజలు ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్ మండల అధ్యక్షులు యాట రామకృష్ణ, మాజీ మండల అధ్యక్షులు రమేష్ జీ, పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, మండల నాయకులు శివశంకర్ రెడ్డి, డోజర్ శివ, ఈశ్వర్, శివకుమార్, విజయ భాస్కర్ రెడ్డి, శ్రీను నాయక్ లోక్య నాయక్ లక్క నాయక్ స్థానిక బిజెపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి, సెప్టెంబర్ 3(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వగా 15 మంది లబ్ధిదారులు ఇండ్లకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముగ్గు పోసి, కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం చేసుకోవాలని, మిగతా అర్హులైన వారికి రెండో విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక సమస్య ఉంటే మహిళ సంఘాలలో లక్ష రూపాయల వరకు సహాయం అందిస్తామని, దానితోపాటు వికలాంగులకు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ కూడా సహాయం చేస్తామని అన్నారు. గ్రామంలో ఎవరు మొదటగా ఇల్లు నిర్మాణం చేస్తారో వారి గృహప్రవేశానికి వచ్చి పట్టుబట్టలతో పాటు, యాట పొట్టేలు అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చొరవతో ఆలేరు నియోజకవర్గానికి మొదటి విడత 3700 ఇండ్లు మంజూరైనాయని అన్ని నిర్మాణ పనులు సాగుతున్నట్లు తెలిపారు. రాని వాళ్ళు అధైర్యపడవద్దని రెండో విడతలో అర్హులందరికీ అందజేస్తామని అన్నారు. గత పది ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లోనే నియోజకవర్గంలో 3700 ఇండ్లు ఇవ్వడం ప్రజా పాలనకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్. ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగౌని వెంకటేష్ గౌడ్ యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్ బొత్త రాములు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఏలగల వెంకటేశ్వర్లు, బాబు నాయక్, మాజీ ఉపసర్పంచులు సముద్రాల వెంకటేష్, మనోహర్ రెడ్డి నాయకులు బాలు యాదవ్, జింకల ఎల్లేష్ యాదవ్, గుర్రాల కనకరాజు, సురేందర్ నాయక్ పాల్గొన్నారు.

# ఢిల్లీ యూనివర్సిటీచే డాక్టరేట్ ను పొందిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్



తొర్రూరు సెప్టెంబర్ 03(నిజం చెప్పుతాం) నిరంతరం ప్రజల హక్కులు, సమస్యల పరిష్కారం ద్యేయంగా,మహిళల జరుగుతున్న హింస, అణచి వేతలు హత్యలు, కుల, సామాజిక సమీకరణాల్లో వొస్తున్న వివక్షతలు, అన్నా ర్థుల, అభాగ్యుల పాలిట గొంతుకై హ్యూమన్ రైట్స్ వేదికగా రెండు తెలుగు రాష్ట్రాల్లో గుండె సమానంగా పని చేస్తున్న మంగళంపల్లి హుస్సేన్ సేవల్లో కనపరుస్తున్న ప్రతిభకు పట్టం లో భాగంగా గౌరవ ఢిల్లీ డాక్టరేట్ పట్టాకు ఎంపికై నట్లు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. మంగళం పెల్లి హుస్సేన్ వివరాల ప్రకారం: సెప్టెంబర్ 1సోమవారం నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ అక్రిడేషన్ అమెరికా, ఏషియన్ వేదిక కల్చరల్ రీసెర్చ్ ట్రైనింగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఢిల్లీ, యూనివర్సిటీ ఫిరోజ్ థామస్ డాక్టర్ లయన్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో అవార్డు ఫంక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, ఫిలిం యాక్టర్ ఘర్షణ శ్రీనివాస్, వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్ రమేష్, స్పూర్తి సొసైటీ సర్వీస్ ఇండియా అడ్వైజర్ గుండూరి చెన్నారెడ్డి, పూర్తి సొసైటీ ఇండియా కోఆర్డినేటర్ ఆకుల మంజుల చేతుల మీదుగా ఢిల్లీ ఉమెన్ రైట్స్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు మంగళం పెల్లికి ఢిల్లీ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డుకు నా సేవలు గుర్తించి ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని హుస్సేన్ తెలిపారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



తుర్కపల్లి, సెప్టెంబర్ 03(నిజం చెపుతాం) : మండల లోని దత్తయిపల్లి గ్రామానికి చెందిన దేవుని లక్ష్మయ్య కొంత కాలం నుండి అనారోగ్యం తో బాధపడుతూ ఇటీవల మరణించడంతో అయన కుటుంబానికి మాధవరం విష్ణు వారి తండ్రి కీర్తి శేషులు మాధవరం నాగరాజు జ్ఞాపకర్థం 50 కిలోల బియ్యాన్ని బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాధవరం రాజయ్య,గుండా సత్తయ్య,ధ్యానబోయిన మల్లేష్, వెంకటేష్, కృష్ణ,యాకుబ్,ఎద్దు వీర స్వామి,గుజ్జ వెంకటేష్, గుండా బిక్షపతి,ఆలేటి భాస్కర్, గుండా శ్రీశైలం,సుధాకర్,గణేష్,గుంటి ఆంజనేయులు, కొడారి పరమేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనాడు రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



వలిగొండ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం) వలిగొండ మండల ఈనాడు రిపోర్టర్ మైసయ్యకు ఇటీవల గుండె సంబంధిత శస్త్రచికిత్స అయినందున బుధవారం ఆయన నివాసంలో పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ సూరకంటి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, వలిగొండ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, బలుగురి నరేష్, మన్యం ప్రకాష్ రెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, పోలేపాక సత్యనారాయణ, కృష్ణ, కాశమల్ల శేఖర్ తదితరులు ఉన్నారు.

# గణేష్ నిమజ్జనాలు సాఫీగా సాగేలా ప్రతీ ఒక్కరు సహకరించాలి

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**



మహబూబాబాద్, క్రైం రిపోర్టర్ సెప్టెంబర్, 03(నిజం న్యూస్)గణేష్ నవరాత్రుల సందర్భంగా ఈ రోజు ఉదయం మహబూబాబాద్ టౌన్ పరిధిలోని బీసీ కాలనీ, బాలాజీ హిల్స్ (పోలీస్ కాలనీ), మిర్తీ కాలనీ మరియు లెనిన్ నగర్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మరియు టౌన్ ఎస్ ఐ లు టి. ప్రశాంత్ బాబు, కే. శివ మరియు బ్లూ-కోట్స్ సిబ్బందితో కలిసి సైకిల్ పై పెట్రోలింగ్ చేస్తూ గణేష్ మండపాల నిర్వాహకులతో మరియు కాలనీ వాసులతో మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నవరాత్రులు ముగించుకొని నిమజ్జనానికి వెళ్ళేవారు ఊరేగింపు న ి వ ం య ి ా ని క ి ప్రారంభించుకోవాలనిసంయమనం పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనాలు జరిగించుకోవాలని, డీజే లకు అనుమతి లేదని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియపరచినారు, ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ నేరాల నియంత్రణకై కాలనీల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

# సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కు అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ



మహబూబాబా,సెప్టెంబర్.03,టౌన్ రిపోర్టర్, నిజం న్యూస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ లో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉ ద్యోగులు), ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన వారు ఈ నెల 09, 10 తేదీలలో హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొని ఎంపిక కావలసి ఉంటుందని తెలిపారు. పురుషులు, మహిళల కు అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, బాస్కెట్బాల్, షటిల్ బ్యాట్మెంటన్,, క్యారమ్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ గ్రీకో రోమన్, ఖో-ఖో, యోగ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అన్ని శాఖల సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు)ఉద్యోగులు ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం 5 గంటల లోపు జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440630681 నంబర్ లో సంప్రదించచ్చుని, ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గోపలగిరి చర్లపాలెంలో మహా అన్నదానం

**- మంగళ హారతులతో మార్కెట్ చైర్మన్ కు ఘనస్వాగతం పలికిన మహిళలు.**

తొర్రూరు సెప్టెంబర్ 03(నిజం చెప్పుతాం)తోరూర్ మండలం లోని గోపాలగిరి, చర్లపాలెం గ్రామంలో బుధవారం గణపతి నవరాత్రి ఉ త్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాన్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.తొలుత గోపాలగిరి గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనగా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం చర్లపాలెం గ్రామానికి ప్రవేశించగా పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు యువకులు గ్రామస్తులు డప్పు చప్పులతో పురవీధి గుండా గణపతి మండపాల వరకు ర్యాలీగా తీసుకెళ్లారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ అనుమాండ్లతిరుపతి రెడ్డి మాట్లాడుతూ దైవచింతన తోటే మనిషిలో మార్పు జరుగుతుందని దైవం,ధర్మం నమ్మినవారు సన్మార్గంలో నడుస్తారని అన్నారు. గణపయ్య ఆశీస్సులతో మన గ్రామాలతో పాటు పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రజలు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సొంత సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు అనుమాన్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్, యనమాల రాకేష్, రవి, అంజయ్య, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, మురళి, రామ్మోహన్ రెడ్డి, గజ్జి యాకయ్య, పులి గుజ్జ రామచంద్రు, సింగారపు యాకన్న తో పాటు మహిళలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్వతగిరి పీహెచ్‌సీ పరిధిలో యూఐపి సెషన్ -జ్వర సర్వే కార్యక్రమం

**- హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మూస్సా మహ్మద్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 3(నిజం న్యూస్)పర్వతగిరి పీహెచ్‌సీ పరిధిలోని ఎనుగల్ మరియు తూర్పు తండా లో యూ ఐ పి సెషన్‌తో పాటు జ్వర సర్వే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలను హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మూస్సా మహ్మద్ గారి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ %-%"ప్రతి ఇంటి వద్ద నీరు నిల్వ లేకుండా చూడాలి. పరిసరాలను ప్రతిరోజూ పరిశు భ్రంగా ఉంచాలి. మురుగు నీరు నిల్వకుండా, ఇంటి వద్ద కొబ్బరి చిప్పలు లేకుండా కాల్చేయాలి. వారంలో కనీసం రెండు సార్లు వాటర్ ట్యాంక్ శుభ్రం చేయాలి. అదేవిధంగా బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల పెరుగుదలను నివారించాలి. ఆరోగ్యం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి



బాధ్యత" అని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ నిర్మల, ఏ ఎన్ ఎం రాజేశ్వరి, సుమలత, శివలీల, ఆశా కార్యకర్తలు సునీత, గిరీష పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాల సందర్భంగా విద్యుత్ భద్రతా చర్యలు

**- ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారుల పర్యవేక్షణ**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 3(నిజం న్యూస్)నర్సంపేట దామరచెరువు వద్ద గణేష్ నిమజ్జనాల సందర్భంగా విద్యుత్ అంతరాయం లేకుండా, అలాగే ఎత్తైన వినాయక విగ్రహాలను నిమజ్జనం కోసం తరలించే సమయంలో కిందికి ఉన్న విద్యుత్ లైన్లను పైకి లేపించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వరంగల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. గౌతమ్ రెడ్డి విద్యుత్ సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఎస్ ఈ కె. గౌతమ్ రెడ్డి, డి ఈ పి. తిరుపతి గారు నిమజ్జన స్థలాన్ని సందర్శించి విద్యుత్ సిబ్బందికి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ డి



ఈ చి. రాజేష్ రెడ్డి, బి. లక్ష్మణ్, ఎన్. విజయభాస్కరరావుతో పాటు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా కాలేజీ విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం

**- ఆన్లైన్ అరెస్టులపట్ల అప్రమత్తంగా ఉండాలి: మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

మహబూబాబాద్, సెప్టెంబర్,03,క్రై రిపోర్టర్ (నిజం న్యూస్)సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, ఓటీపీ లు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని తెలియపరచినారుమరియు అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు ఈ కార్యక్రమంలో కళాశాల




యాజమాన్యం మరియు సుమారు 400 మంది విద్యార్థులు మరియు మహబూబాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ ఎస్ ఐ కరుణాకర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మావతి మోటార్స్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణరావు





రామగుండం సెప్టెంబర్ 3, (నిజం న్యూస్) పెద్దపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన,పద్మావతి మోటార్స్ ఈవి స్కూటీ షోరూంను స్థానిక నాయకులతో కలిసి, ప్రారంభించిన అనంతరం యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణరావు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణపయ్యను పంపించే వేడుకను ఘనంగా జరుపుకోవాలి

**- జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయకనిమజ్జనా కార్యక్రమం భక్తిప్రపత్తులతో నిర్వహించాలి**
**- నిరంతర పోలీస్ నిఘా ఉంటుంది.., నిబంధనలు అతిక్రమించరాదు...**
**- పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదాం....**
**-మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్**

మహబూబాబాద్, సెప్టెంబర్, 03,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)వినాయకచవితి నుంచి నేటిదాకా మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా, ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయని, ఈనెల 5వతేదీన నిర్వహించనున్న నిమజ్జనం కార్యక్రమాన్ని కూడా ఘనంగా, మరింత ప్రశాంతంగా భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించుకుందామని, లిగణపయ్యకు ఘనమైన వీడ్కోలు పలుకుదామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ప్రజలకు, వినాయకమండప నిర్వాహకులకు పిలుపునిచ్చారు.నిమజ్జనోత్సవం జరిగే నిజాం చెరువును జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపిఎస్.. సందర్శించారు. అక్కడ పరిస్థితులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై పలుసూచనలు చేసారు.అనంతరం నర్సంపేట బైపాస్ సెంటర్లో ఉన్న గణేష్ మండపాన్ని సందర్శించి మండపంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు, పాయింట్ బుక్ భద్రత చర్యలను ఎస్పీ పరిశీలించారు, మండప నిర్వాహకులు ఎస్పి గారిని శాలువాతో సన్మానించారుఈనెల 5 వ తేదీన శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని, ఇందుకుగాను పోలీసు



యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. నిమజ్జనోత్సవ శోభాయాత్ర ల పైన నిరంతర పోలీస్ నిఘా ఉ ంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు అతిక్రమించరాదని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గారు తెలిపారు.నిమజ్జనం జరిగే ప్రాంతానికి పోలీస్ లు సూచించిన మార్గంలో క్రమపద్ధతిలో వినాయక స్వాములను తీసుకురావాలని, నిమజ్జనం చూసేందుకు వచ్చే భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, భారీ కేడింగ్, తాగునీరు తదితర ఏర్పాట్ల చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆదేశాలు జారీ చేసారు.నిమజ్జన ప్రాంతాలలో అవసరానికి తగినట్లుగా క్రైన్ లు, గజఈతగాళ్ళు, సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు,నిమజ్జన ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నమని, ప్రజలు, మండపాల నిర్వాహకులు కూడా సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గారు కోరారు.అందరం కలిసి ఆనందోత్సాహాలతో గంగమ్మ ఒడికి గణపయ్యను పంపించే వేడుకను ఘనంగా నిర్వహిద్దామని,ఈ కార్యక్రమంలో ఎస్పీ డిఎస్పి తిరుపతిరావు, టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఎస్ఐ ప్రశాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జీడీకే 1,3 ఇంక్లైన్ గణపతి మండలంలో.. కుంకుమపూజ

రామగుండం సెప్టెంబర్ 3, (నిజం న్యూస్) సింగరేణి ఆర్జీ%-%1 ఏరియా పరిధిలోని జీడీకే 1ఈ 3ఇంక్లైన్‌లోని గణపతి మండపంలో బుధవారం కాంగ్రెస్ నాయకురాలు జనగామ స్వప్న ఆధ్వర్యంలో..రామగుండం ఎమ్మెల్యే దంపతుల పేర్ల పై, ప్రత్యేకంగా..కుంకుమ పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా..జనగామ స్వప్న మాట్లాడుతూ... రామగుండం అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వార్యాలతో ఉండాలని,ఈ కుంకుమ పూజ నిర్వహించినట్టు తెలిపారు.అనంతరం 1ఇంక్లైన్ ఉ ద్యోగులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో.. ఉ



ద్యోగులు, పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన ఘనంగా



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 3(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలోని 15వ వార్డు కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల వైభవంలో భాగంగా విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తుల సమక్షంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం విశేషంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వందలాది మహిళా భక్తులు సంప్రదాయ బట్టలు ధరించి, కోకిల కంఠంతో మహాలక్ష్మి స్తోత్రాలు పఠిస్తూ, దివ్యభక్తి శ్రద్ధలతో కుంకుమార్చనలో పాల్గొన్నారు. మహాలక్ష్మి అమ్మవారిని అర్చన చేసి కుటుంబ సౌఖ్యం, సమృద్ధి, ఆరోగ్యం కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పవన్ శర్మ అయ్యగారు ప్రత్యేక అతిథిగా హాజరై మహిళా భక్తులకు ఆధ్యాత్మిక ప్రసంగం



చేశారు. ఆయన మాట్లాడుతూ %-% "భక్తి మనసుకు శాంతిని ఇస్తుంది. నవరాత్రుల్లో మాత్రమే కాకుండా, ప్రతి రోజూ ఆధ్యాత్మికత, ధార్మికత, సాంస్కృతిక విలువలను ఆచరణలోకి తెచ్చుకోవాలి. కుటుంబంలో ప్రేమ, సమగ్రత, ధార్మిక జీవన విధానమే సమాజానికి శాంతిని అందిస్తుంది" అని పేర్కొన్నారు.అలాగే కుంకుమార్చన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మహిళల భక్తిశక్తిని ప్రతిబింబిస్తాయని, ఈ ఆచారాలు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తరతరాలకు చేరవేస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఆధ్యాత్మికతతో మంత్రముగ్ధులయ్యారు. కమిటీ సభ్యులు ఈ వేడుక విజయవంతం కావడానికి కృషి చేశారు. కార్యక్రమం చివరగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో..సమీక్ష సమావేశం





రామగుండం సెప్టెంబర్ 3, (నిజం న్యూస్) జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో..డాక్టర్ వి.వాణిశ్రీ,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి,పెద్దపల్లి ఆర్. బి.ఎస్.కె.మొబైల్ హెల్త్ టీమ్ కు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం పై,మేల్ మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ కు కీటక జనిత వ్యాధుల పై మరియు ల్యాబ్ టెక్నీషియన్ లకు కూడా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ల్యాబ్ టెక్నీషియన్ లు టెస్టులను పెంచాలి అని అన్నారు.డ్రై డే ప్రతి శుక్రవారం నిర్వహించాలాని,లార్వ మరియు దోమల నివారణ వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించాలాని అన్నారు.రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం పై మాట్లాడుతూ,సమయ పాలన పాటించాలాని,రెఫరల్ కేసులు పెంచాలి అని అన్నారు.పిల్లలలో అనుమానిత గుండె సమస్యలు ఉన్న30 మంది విద్యార్థులను గుర్తించడం జరిగింది.వీరికి పిడియాట్రిక్ శిబిరంలో నిర్ధారణ పరీక్షలు జరిపి,తగిన ఉచిత శస్త్ర చికిత్స అందించుటకు త్వరలో..కార్యచరణ రూపోందిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో..ప్రోగ్రాం అధికారులు డా.బి.శ్రీరాములు,డా. బి.కిరణ్ కుమార్, ఆర్.బి.ఎస్.కె. వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమా మహేశ్వర్,సబ్ యూనిట్ ఆఫీసర్లు రవీందర్,అంజయ్య మరియు హెల్త్ అసిస్టెంట్ (మెల్) లు,ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతలకు వ్యతిరేకం కాదు

**- రైతులకు ఎకరాకు 35 లక్షలు ఇచ్చి ఆదుకోవాలి**



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 ( నిజం చెపుతాం)నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని, ఈ పథకం వల్ల భూములు కోల్పోతున్న రైతులు కోరుతున్నట్లుగా ఎకరానికి 35 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని గౌరవ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి గారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... నారాయణపేట బి కొడంగల్ ల్ ఎత్తిపోతల పథకంలో నారాయణపేట జిల్లాలోని మక్తల్, ఉట్కూర్, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్ మండలాలకు మాత్రమే ప్రయోజనం కలిగి మిగతా మండలాలకు చుక్కనీరు రానప్పటికీ బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాజెక్టుకు అడ్డు చెప్పడం లేదని, అదే సందర్భంలో నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాలకు ప్రయోజనం కలిగే పాలమూరు బి రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కూడా పూర్తి చేస్తే జిల్లా మొత్తం సస్యశ్యామలమవుతుందని అన్నారు. ఇప్పటికే 95% పూర్తయిన పాలమూరు బి కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతులకు ప్రలోభాలకు గురిచేసే ఉత్తి మాటలను కట్టబెట్టి ఇతర నియోజకవర్గాల్లో రైతులకు ఇచ్చి మాట నిలబెట్టుకొని ఆదుకోవాలని కోరారు.

**కవిత సస్పెన్షన్ను స్వాగతిస్తున్నాం...**

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ను నారాయణపేట జిల్లా పార్టీ స్వాగతిస్తుందని గౌరవ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి గారు అన్నారు.బుధవారం ఆయన నారాయణపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయనీ గుర్తించిన అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్థూ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారనీ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీ అని పదే పదే చెప్పుకునే కాంగ్రెస్, బిజెపి పార్టీలకు కవిత సస్పెన్షన్ ద్వారా ఇది కుటుంబ పార్టీ కాదనే విషయం కనువిప్పు కలుగుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఒక క్రమ శిక్షణ గల పార్టీ అని, ఇందులో తప్పు చేసిన వాళ్ళు ఎంత పెద్ద వాళు ు అయినా సరే పార్టీ నుంచి పక్కకు తప్పించడం జరుగుతుందనే విషయం కవిత సస్పెండ్ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఇక పైన ఎవరు కూడా పార్టీ ఆదేశాలను దాటి ప్రవర్తించరాదని తెలిపారు.

## ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తత తప్పనిసరి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**
**- ఆర్టిఏ ఈ చలాన్ పేరుతో వాట్సాప్ నందు ఫేక్ అప్లికేషన్ చక్కర్లు**
**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**
**- వాట్సప్ గ్రూపులలో అడ్మిన్ లు ఇలాంటి వాటిని వెంటనే తీసివేయాలి**
**- నకిలీ అప్లికేషన్ల ద్వారా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జరిగే ఆస్కారం**
**- సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కి సంప్రదించాలని సూచన**



అదిలాబాద్ సెప్టెంబర్ 03,(నిజం చెబుతాం) అదిలాబాద్ జిల్లా లో ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో నకిలీ అప్లికేషన్లు ఏపీకె ఫైల్స్ వాట్సాప్ గ్రూపుల నందు తిరుగుతున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని బుధవారం విలేకరుల విషయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టిఏ ఈ చలాన్ పేరుతో ఏపీకె ఫైల్ తిరుగుతున్న సందర్భంలో జిల్లా ఎస్పి ప్రజలకు ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలని వివరాలను వెల్లడించారు. ఏపీకే ఫైల్స్ ద్వారా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నంత వాటిని ఇన్స్టాల్ చేయకుండా ఉండాలని సూచించారు. అలాంటివి గ్రూపు నందు సంచరిస్తే గ్రూప్ అడ్మిన్లు సభ్యులు దానిని గ్రూప్ నందు తీసివేయాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఎలాంటి సోషల్ మీడియా లేదా డబ్బు నష్టపోయినట్లైతే గోల్డెన్ హవర్ లోపు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## మల్లన్న చెరువు మధ్యలో... దర్శనం కావాలంటే తెప్ప వేయల్సిందే

ఇచ్చోడ సెప్టెంబర్ 03,(నిజం చెపుతా%శీ%) ఇచ్చోడ మండల కేంద్రంలోని సిరిచెలమ్మ గ్రామంలో చెరువు మధ్యలో ఉన్న అతి పురాతన శివాలయం అయిన మల్లన్న ఆలయం చుట్టూ నీరు నీరు రావడంతో మల్లన్న దర్శనానికి బుధవారం భక్తులు వెళ్లాలంటే భక్తులు తెప్ప వేయాల్సిందే అన్నారు.గత కొద్ది రోజులుగా అదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు మల్లన ఆలయం చుట్టూ నీరు చేరడంతో భక్తులు మల్లన్న దర్శనానికి వెళ్లాలంటే తెప్ప వేయల్సిందేననాని గ్రామస్తులు భక్తులు తెలిపారు.



## పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి





నేరడిగొండ సెప్టెంబర్ 03.( నిజం చెపుతాం) పంట నష్ట పరివారం అందజేయాలి: ఈ మధ్యన వరదకు గురైనటువంటి పంట నష్టపోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత యాసంగి పంట ఫిబ్రవరిలో కురిసిన అకాల వర్షాల వల్ల 24 25 తేదీల్లో మొక్కజొన్న నువ్వులు.జొన్న పంట గాలివానకు నేల మట్టం కాగా నేరడిగొండ వ్యవసాయ అధికారులు %ూూ% కృష్ణవేణి మరియు %ఖవశీ% రాథోడ్ వినోద్ లు పంట నష్టం అంచనాలను తయారుచేసి ప్రభుత్వానికి అందజేశారు ఇప్పటికి నష్టపరిహారం రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యన వరదకు గురైనటువంటి నష్టపరిహారంతోపాటు యాసంగి పంట మొక్కజొన్న నువ్వులు జొన్న పంటకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని రైతుల కోరుతున్నారు రైతులు.బాధ వెంకటరమణ. సుమిత్ రెడ్డి. రాజశేఖర్ ఆకుల. లింగేష్. వొర్స. ప్రమోద్. వినోద్.సంతోష్ ఉన్నారు

## ఎరువుల గోడౌన్,పల్లె దావఖాన ను తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03 (నిజం చెపుతాం): నిజామాబాద్,జిల్లా లో జక్రాన్ పల్లి,డిచ్ పల్లి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు.డిచ్ పల్లి మండలం నడిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్,ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు.గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు.ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే,ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు.ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. కాగా,పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి.రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

– పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు



హుజూర్ నగర్ సెప్టెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్ టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా పిసిసి డెలికేట్ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు గవర్నర్,రాష్ట్రపతి ఆర్డినెన్స్ బిల్లును వెంటనే ఆమోదించాలి హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇందిరా భవన్ లోవారు హర్షంవ్యక్తం చేసి మాట్లాడుతకాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆలోచనలను అమలుకు పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం,అట్టి బిల్లులను ఉభయ సభలు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగిందినమ్మకం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే నమ్మకమని పంచాయతీరాజ్ చట్ట సవరణ,బీసీ బిల్లు ఆమోదం సందర్భంగా అది మరోసారి నిరూపితమైందని అన్నారుబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, కులగణన చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారుబిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్చట్టాల్లో 50 శాతం పరిమితి ఇప్పుడు బీసీలకు మరణ శాసనంగా మారిన వైనాన్ని గుర్తించి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కమిటీ చైర్ పర్సన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలోలి తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285%ూ% ని సవరించి, అసెంబ్లీ మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేశామని అన్నారు. –గతంలో అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బిల్లులను, ఆమోదించి గవర్నర్ కు పంపించామని, హైకోర్టు ఆదేశాల మేరకు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ కోసం ఆర్డినెన్స్ తెచ్చామని, అది కూడా గవర్నర్ ఆమోదించకపోవడంతో ఆదివారం నాడు శాసనసభలో రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు
వెంటనే గవర్నర్,రాష్ట్రపతి బిసి బిల్లును ఆమోదించాలని వారు
ఈ సందర్భంగా కోరార ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుజక్కుల మల్లయ్య
సమ్మెట సుబ్బరాజుగల్లా వెంకటేశ్వర్లు,పాశం రామరాజు మన్సూర్ అలీ,ముషం సత్యనారాయణబొడ్డు గోవిందరావు బెల్లంకొండ వెంకట్ నారాయణ గౌడ్, కోడి ఉపేందర్,పి రామ్మూర్తి,మోదాల సైదులు,కంకణాల పుల్లయ్యకస్తాల సైదులుఅంజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఆర్ కె రెసిడెన్సి లో మహా అన్నదానం

**- ఘనంగా గణపతి నవరాత్రుల మహోత్సవం**

•



నేరేడుచర్ల,సెప్టెంబర్3/నిజం చెపుతాం న్యూస్ :గణపతి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా బుధవారం నేరేడుచర్ల లోని ఎస్ ఆర్ కె రెసిడెన్సీలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ ఐ రవీందర్ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, అపార్ట్ మెంట్ అధ్యక్షుడు భువనగిరి అంజయ్య,నవరాత్రుల ఉత్సవాల కన్వీనరచిత్తనూరు రామకృష్ణ, మాజీ సోమప్ప చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్, వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్టిక్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులుఈగశ్రీనివాసరావు, కందిబండ హరిప్రసాద్అరిబండి కిరణ్ కుమార్,రావులపల్లి రోశయ్య,ఓరుగంటి భాస్కర్ నీలా శ్రీనివాస్, జగని శ్రీనివాస్ ,అండే కార్ రామొంజి,శ్రీరామ్ సత్యనారాయణ గరిణె కామేశ్వరరావు కట్టమూరి మధుశ్రీరామ్ తరుణ్ ,రాచకొండ వినయ్ ఆదినారాయణ యడవెల్లి వెంకటరెడ్డి వేమూరి నరేందర్ కురువెళ్ల రవి తదితరులు పాల్గొన్నారు

## ఎలా వస్తానో చెప్పను... వస్తాను అని బాలయ్య మాటిచ్చారు

ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహం ఈ నెల 24వ తేదీన పాలకొల్లులో జరగనుంది. ఈ నేపథ్యంలో మంత్రి ప్రముఖులను స్వయంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన బుధవారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌కు వెళ్లారు. అక్కడ నందమూరి బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి, తన కుమార్తె వివాహానికి రావాలని కోరుతూ శుభలేఖను అందించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వనమోత్సవం.తల్లి పేరును - ఒక చెట్టు కార్యక్రమం..

**- మొక్కను నాటినమాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి.**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 3(నిజం చెపుతాం న్యూస్:"వనమహోత్సవం" పాఠశాల మెగా ప్లాంటేషన్ " ఏక్ పేడ్ మాకే నామ్"అంటూ పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో సిజిఆర్ సూర్యాపేటవారి సహకారంతోఅమ్మతల్లి పేరున ఒక చెట్టు" లో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాత మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణహితము, మానవాళి మనుగడకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలన్నారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రకృతిపరిరక్షణ,పర్యావరణంపట్ల సదవగాహన తల్లిదండ్రులఎడల ఆదరణ పెంపొందించేందుకు పాఠశాలనందు పాఠశాల ఎకో క్లబ్ ఏర్పాటుచేసి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారుఈ కార్యక్రమంలో సిజిఆర్ ప్రతినిధులు కత్తి కోటయ్య ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి అశ్రున్, ఎన్ వి, వెంకట్ రెడ్డి భానుమతి బికోజి బాలు ఎం యాదగిరి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు

# మూడో వార్డు గణేష్ నగర్ లో ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం





హుజూర్ నగర్ సెప్టెంబర్ 3 నిజం చెప్పుతాం న్యూస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ్ కుమార్ దేశ్ముఖ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికాంగ్రెస్ పార్టీ నాయకులు,గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు అశేష సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు పట్టణ ప్రముఖులకి స్వామివారి వస్త్రంతో సన్మానించిన గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా యారవ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎంపిక



సూర్యాపేట నేరేడుచర్ల, సెప్టెంబర్ 3/నిజం చెపుతాం న్యూస్:సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభ తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగింది.ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నేరేడుచర్లకు చెందిన యారవ శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎంపికైనారు జిల్లా కమిటీ సభ్యులుగా గుంజా రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉ పాధ్యక్షులుగా ఎన్నికైన యారవ శ్రీనివాస్మాట్లాడుతూ. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెల్ఫేర్ బోర్డులో నిధులను కార్మికులకే ఖర్చు చేయాలన్నారు.కార్మికుల పెండింగ్ క్లైములను వెంటనే పరిష్కరించాలన్నారు.అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

# గణనాథుల దర్శనం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాల్లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: సెప్టెంబర్ 03( నిజం చెపుతాం) అంబర్ పెట్ డివిజన్లోని పలు బస్తీల గణేశ మండపాల నిర్వాహకుల ఆహ్వానంతో కార్పొరేటర్ శ్రీ ఇ.విజయ్ కుమార్ గౌడ్ విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేశ మండపాల వద్ద భక్తులకు అన్న ప్రసాదాన్ని స్వయంగా అందిస్తూ ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అలీకేఫ్ దుర్గ నగర్, ఇంద్రానగర్, న్యూ ప్రేమ్ నగర్, ఓల్డ్ ప్రేమ్ నగర్, బాపునగర్, చెన్నారెడ్డి నగర్, నరేంద్ర నగర్, పటేల్ నగర్ ప్రాంతాలలో గణపతి బొమ్మల దర్శనం చేసి భక్తులకు అభినందనలు తెలియజేశారు.అదే రోజు న్యూ పటేల్ నగర్ జై బజరంగ్ దళ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని మండపం వద్ద 100 మంది చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండపాల నిర్వాహకులు, డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, లక్ష్మణ్, శివ నాగరాజు, శివ యాదవ్, సంతోష్ చారి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏఓఐ భద్రాచలం బ్రాంచ్ ఏడవ మహాసభ లో నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలం సెప్టెంబర్ 3(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎల్ఐసి ఏవో ఐ భద్రాచలం బ్రాంచ్ ఏడవ మహాసభ యుటిఎఫ్ భవనంలో నిర్వహించటం జరిగింది, ఆ యొక్క మహాసభలో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా,యు అరవింద బాబు, ఎస్ జోగారావు, గౌరవ అధ్యక్షులుగా బండారు శరత్ బాబు,కోశాధికారి బి లక్ష్మీనారాయణ, కార్యనిర్వహణ అధ్యక్షుడు పి సుధాకర్ రెడ్డి, సిహెచ్ బాల నరసింహులు ఉపాధ్యక్షులు, కే రమేష్ ఉపాధ్యక్షులు, ఆర్ఓబి కృష్ణ ఉపాధ్యక్షులు, ఎం అర్జున్ ఉపాధ్యక్షులు, పి ఎల్ ఎన్ శేష్ కుమార్, సహాయ కార్యదర్శి ఎం ప్రభాకర్ రావు సహాయ కార్యదర్శి, సిహెచ్ సుబ్బారావు సహాయ కార్యదర్శి, ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ యొక్క ఎన్నికైనటువంటి నూతన కార్యదర్శి సోయం జోగారావు మాట్లాడుతూ ఎల్ఐసి యొక్క పరిరక్షణ ఏజెంట్స్ సంక్షేమం లక్ష్యంగా ఆవిర్భవించిన ఏవో ఐ సంఘానికి మమ్మల్ని ఎన్నుకున్నందుకు బ్రాంచ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏజెంట్లకు వారి యొక్క సంక్షేమం కొరకు అన్ని వేళలు వారికి అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల మీద పోరాటానికి సిద్ధంగా ఉ ంటామని భీమా రంగంలో వస్తున్నటువంటి మార్పులను మరియు కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్ఐసి సంస్థ మీద అనేకమైన తప్పుడు నిందలు వేస్తూ సంస్థను ప్రవేట్ వ్యక్తులకు అప్పచెప్పే ప్రయత్నాన్ని ఎల్ఐసి ఏవో ఐ ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని, ఏజెంట్ల యొక్క డిమాండ్స్, ఏజెంట్లందరికీ మెడికల్లెమ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలి, ఇన్సూరెన్స్ అన్ని ట్రాన్సాక్షన్స్ పై జి ఎస్ టి తొలగించాలి, గ్రూప్ టర్మ్ ఇన్సూరెన్స్ వయోపరిమితి పెంచాలి, డైరెక్ట్ మార్కెటింగ్ ఆపాలి మరియు ఐ ఆర్ డి ఏ ఐ డ్రాఫ్ట్ ను ఉపసంహరించాలి, బీమా సుగం ఇన్సూరెన్స్ ఎక్సేంజ్ ని విరమించుకోవాలి, పాత కమిషన్ను కొనసాగించాలి, ఈ ఇన్సూరెన్స్ పాలసీ ఆలోచన విరమించుకోవాలి, అని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, ఈ యొక్క మహాసభలో పాల్గొన్నటువంటి నాయకులు జీవివి.ఎస్.ఆర్.కె చారి కేంద్ర కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాస్ రావు వరంగల్ డివిజన్ అధ్యక్షులు కమటం స్వామి వరంగల్ డివిజన్ కార్యదర్శి ఏవోఐ సంఘం నాయకులు బివి శ్రీనివాసరావు, కే శివకుమార్ ఐ రామారావు, వై నరేందర్ రెడ్డి, టి మధుకర్, ఏ వెంకటేశ్వర్లు ఆర్ రఘు ఉత్తమ్,ఆర్ శాంత, జై మాధవి, తదితరులు పాల్గొనడం సోయం జోగారావు ప్రధాన కార్యదర్శిఎల్ఐసి ఏఓఐ బ్రాంచ్ కమిటీ భద్రాచలం. 9866156064.





# ఎస్టి హోదాలో అక్రమంగా చొరబడిన లంబాడలను తొలగించండి

- ఆదివాసీ హక్కుల కోసం న్యాయ పోరాటం సాగుతుంద
- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరీ శంకర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు సోలం హరీ శంకర్ మాట్లాడుతూ 1950- ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నందు సుగలి ల ప్రకాశం గుంటూరు జిల్లాలో మాత్రమే ఉ ండేవారు. లంబాడలు లేరు.

2) 1956-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు సుగాలీ లు మాత్రమే ఉ న్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో లంబాడీలు డీనోట్ పై ట్రైబల్స్ గా మాత్రమే పేర్కొన్నారు. ఎస్టి హోదా లేదు.

3) 1976-భారత పార్లమెంట్ అమెండ్మెంట్ యాక్ట్ -108 నందు. ఎ . భారతదేశ వ్యాప్తంగా పార్లమెంట్ మరియు లోక్ సభ ఎస్సీ ఎస్టీ సీట్లను పెంచుట కొరకు చర్చ జరిగింది.

బి. ఏదైనా కులం ఒక ప్రాంతంలో ఉండి వేరొక ప్రాంతంలో అదే కులంలో లేక పోతే ఆ కులాలకు"ఏరియా రిస్ట్రిక్షన్స్ ను తొలగించుట జరిగినది. ఇది యావత్ భారతదేశం మొత్తం మీద. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు లంబాడాల ను కలుపుటకు

1. నోటిఫికేషన్ లేదు, 2. ప్రజా అభిప్రాయ సేకరణ లేదు
3. లోక్ సభ మరియు రాజ్యసభ నందు చేర్చాలేదు
4. కమిషన్ రిపోర్టు లేదు. కానీ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జివో:149 ద్వారా కలిపినట్లు చూపిస్తుంది. ఇది ఎలా సాధ్యం 2003 లో సుగాలి ,బంజారా, లంబాడాలను కలిపినట్లుగా మరల చూపించి ఉన్నారు.5. లంబాడాలను 1976 లోనే కలిపినట్లయితే మరల కలపవలసిన అవసరం ఏం వచ్చింది? కానీ ఇక్కడ కూడా ఆర్టికల్ 342 ప్రకారంగా లీగల్ ప్రాసెసింగ్ జరగలేదు.

-ఏ పార్లమెంటు బిల్ లో మిమ్మల్ని కల్పినట్లు ఉందో చూపించాలి? అదేవిధంగా విచ్చలవిడిగా వలసలు పెరిగాయి:1971లో ఆదివాసిలు -2,85,226 లంబాడాలు-1,32,464
బి1981 లో ఆదివాసీలు-3,59,799
లంబాడాలు-11,58,342
బి1991 లో ఆదివాసి-4,56,49 లంబాడాలు-16,41,897ప్రస్తుతానికి 2021-ఆదివాసులు-9 లక్షలు పైన లంబాడాలు-40 లక్షలు ( సుమారు) దీనిని బట్టి ఎస్టీ రిజర్వేషన్ కోసం ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఓసి,బిసి లంబాడాలందరూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోకి చొరబడి వచ్చినారని స్పష్టంగా తెలుస్తుంది. లక్షలు లక్షలు ఎలా పెరుగుతారు? ఇంకెందుకు మీ దగ్గాయింపు లంబాడా నాయకులారా? సిగ్గు శరం మీకు ఉందా? కాళ్లు వేళ్ళు మొక్కడం మీకు అలవాటే కదా!నీతి ,నిజాయితీ మీకుందా అసలు? మా ఆదివాసి ఉద్యమ నాయకులు మాజీ ఎంపీ సోయం బాబురావుకి సోయి లేదంటావా! ఆయనకు సోయి ఉంది కాబట్టే దొడ్డిదారి దొంగలను తన తెలివితోటి జాబితా నుండి తొలగించడానికి ఎస్టి ప్రయత్నిస్తున్నారు? కచ్చితంగా తొలగించబడతారు అతి తొందరలోనే కాసుకోండి చూద్దాం.!మా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి తెలివి లేదంటావా! రాజ్యాంగబద్ధంగా అన్ని డాక్యుమెంట్లను తీసుకొని, మీరు ఎస్టీ జాబితాలోకి పార్లమెంట్ ద్వారా రాలేదని స్పష్టంగా తెలుసుకొని తన తెలివితేటల తోటి మీ భర్తం పట్టడానికే సుప్రీంకోర్టులో కేసు వేశారు. చూద్దాం మీ అక్రమ ఆగడాలు ఎంతకాలం కొనసాగుతాయో దొడ్డిదారి దొంగల తాటాకు చప్పట్లకు ఎవరు భయపడరని, మళ్లీ ఆదివాసి గుడాల నుండి లంబాడా ఉద్యోగులందర్నీ పారదోలడానికి సంసిద్ధంమవుతున్నామని తెలియజేస్తున్నాను. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మడి రమేశ్, మండల నాయకులు సోలం రమేష్, గనిబోయిన రాజ్ తరుణ్, వంక శేఖర్, మడకం శ్రావణ్, తదితరులు పాల్గోన్నారు.

# .వినాయక నిమజ్జనం ఘాటు వద్ద ఐ టి సి సేవలు ప్రశంసనీయం

**- రోటి క్లబ్ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు**



భద్రాచలం సెప్టెంబర్ 3(నిజం చెపుతాం న్యూస్)కొత్తగూడెం జిల్లా:రోటరీ క్లబ్ ఇన్ భద్ర,ఐటీసీ ఆధ్వర్యంలో భద్రాచలం గోదావరి నిమజ్జన ఘాటును భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవిన్యూ అధికారులు పంచాయతీ పోలీస్ శాఖ మరియు వైద్య అధికారులు వాటర్ బోర్డు తగు చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఇన్ భద్ర రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో గణేష్ నిమజ్జనంలో సేవలాందిస్తున్న సిబ్బంది, అధికారులకి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు టీ,కాఫీలు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ ఉచితంగా పంపిణీ చేసే స్టాల్ ని రోటరీ ఇన్ భద్ర ప్రెసిడెంట్ కొనిశెట్టి రాంబాబు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రోటరీ ఇన్ భద్ర, ఐటీసీ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వినాయకుని నిమజ్జనంకే కాకుండా శ్రీరామ నవమి, ముక్కోటికి ఇన్ భద్రా తరఫున మాకు తోచిన సహాయం చేస్తూనే ఉన్నామని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఇక్కడ ఒక నాలుగు క్రేన్లు ఇన్ భద్రా తరుపున అందించమని అదేవిధంగా ఉచితంగా బిస్కెట్లు,పాలు,వాటర్ బాటిల్, టీ,కాఫీ ప్రముఖ ఐటిసి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ ఏర్పాటు చేసారని అన్నారు ఈ సందర్భంగా పాకాల దుర్గాప్రసాద్ కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు సేవలు అందించే బాధ్యత ఈ ప్రాంత ప్రజలపై ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇన్ భద్ర సెక్రటరీ చాంద్ భాష, ఐటీసీ మేనేజర్ చెంగల్ రావు, చంద్రశేఖర్, ఏగి మురళీకృష్ణ విశ్వనాథం,భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, మాధవరెడ్డి,సోమశేఖర్, మహేష్ రెడ్డి, ప్రసాద్,సుధాకర్ రెడ్డి, కే వెంకటేశ్వరరావు,మూర్తి, భద్రాచలం తహసీల్దార్, పంచాయతీ ఈవో తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ బాయ్స్ నిర్వహిస్తున్న విగ్నేశ్వరుని దర్శించుకున్న ఆల్ పెన్షనర్స్

భద్రాచలం సెప్టెంబర్ 3(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు రోడ్డులో ముత్యాలమ్మ గుడి దగ్గర యంగ్ బాయ్స్ ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న విగ్నేశ్వరుని భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు పి ఆదర్శ కుమార్, కె. జగన్మోహనరావు. ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, డి కృష్ణమూర్తి, కె ఎస్ ఎల్ వి ప్రసాద్ మరియు వారి సతీమణి, మరియు టి శివప్రసాద్, అక్కయ్య, సూరిశెట్టి కృష్ణ,. కిషన్ రావ్, వీరభద్రరావు, రిటైర్డ్ హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ నాగేశ్వరరావు, నాయకులు దీకొండ వెంకటేశ్వర్లు,నాళం సత్యనారాయణ,బంధు నరసింహారావు,వి రాంబాబు, చుక్క రాంబాబు,తదితరులు స్వామివారికి పూజలు నిర్వహించారు.అనంతరం రెండు బస్తాలు (50 కే జీలు) బియ్యం స్వామివారికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ పక్షాన స్వామివారికిసమర్పించారు.అనంతరం స్వామివారికి గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ మొత్తం కార్యక్రమంలో యంగ్ బాయ్స్ ఉత్సవ కమిటీ పేరంట్ల శ్రీకాంత్ రెడ్డి, ఆకుల వెంకట్, మల్లెల లోకేష్, సాయి సంపత్, ఈశ్వర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,. అఖిల్, టీవీఎస్ రెడ్డి, మల్లెల హరి, తాడేళ్ళ అశోక్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## 5 తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల బంద్



సోమాజిగూడ, సెప్టెంబర్ 3(నిజం చెప్తాం): ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఐదు వేల గౌరవ వేతనం, మూడు వందల రూపాయల కమీషన్ ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు లక్ష్మి నారాయణ, డి, కిరణ్ కుమార్ రెడ్డి లతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు కావస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తమ కుటుంబాల పోషణ భారమై పిల్లల చదువు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రేషన్ డీలర్ల బతుకులు బాగుపడతాయని భావించినా ఇప్పటి వరకు నిరాశే తప్ప తమ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. తమ బాధలు ప్రభుత్వానికి తెలియజేయడానికి సెప్టెంబర్ 5 న ఒక రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల బంద్ కు పిలుపు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో బచ్చు రాము, రమేష్, భానుచందర్, చంద్రయ్య, భద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకాడమీని ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)మాణిక్ సాయి ఎంక్లెవ్ కాప్రా లో ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకాడమీ నీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6 న గణేష్ నిమజ్జనం: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ కన్వీనర్ గోపాల సంజయ్ కుమార్...

**- గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వాహనాలు సిద్ధం...**



గండిపేట్, సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం): భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పిలుపుమేరకు ఈనెల 6న గణేష్ నిమజ్జనం కార్యక్రమం కొనసాగుతుందని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ కన్వీనర్ గోపాల సంజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పిలుపు మేరకు గణేష్ నిమజ్జనం కొనసాగుతుందని తెలిపారు. అందుకోసం గణేష్ మండప నిర్వాహకులకు వాహనాలను కూడా భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పశ్చిమ మండల రాష్ట్ర రవాణా శాఖ టోలిచౌకి లో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వాహనాల కోసం ప్రైవేట్ గా వెళ్లవద్దని, రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో వెళితే తక్కువ రేట్లకు గణనాధులకు తరలించే వాహనాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 4న టస్కర్ వాహనాల కోసం 33వేల రూపాయలు చెల్లిస్తే, అప్పటికప్పుడే వాహనాలు కేటాయించేస్తారని పేర్కొన్నారు. ఇక 12 టైర్ల వాహనాలు 4,500 కి లభిస్తాయని, 6 టైర్ల వాహనాలు 3 వేలకు, అంతేకాకుండా టాటా ఏసీ వాహనాలు కూడా కేవలం 1000 రూపాయలకు వాహనాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 4వ తేదీన టాస్కర్ వాహనాలతో పాటు, 5వ తేదీన చిన్న వాహనాల కోసం గణేష్ మండప నిర్వాహకులకు తాను టోలిచౌకి, గచ్చిబౌలి రవాణా శాఖ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని చెప్పారు. మరిన్ని వివరాల కోసం గణేష్ మండప నిర్వాహకులు 9849066266, 8885866266 నెంబర్ లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## మౌలిక సదుపాయాల కల్పనకై మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)మేడ్చల్ పాలిటెక్నిక్ కాలేజీలో పలు మౌలిక సదుపాయాల కల్పన కొరకు కళాశాల ప్రిన్సిపల్ అరుంధతి వారి సిబ్బంది మేడ్చల్ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి కి తెలియజేయడం తదనంతర పరిణామ క్రమంలో ఈ అంశంపై మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లడం,తక్షణమే స్పందించిన ఈటల రాజేందర్ సంబంధిత కేంద్ర మంత్రివర్యుల దృష్టికి ఈ అంశాన్ని తప్పక తీసుకెళ్లి నిధుల మంజూరుకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ అరుంధతి కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గణేష్ మంటపాలను సందర్శించిన హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)గణపతి నవరాత్రి ఉత్సవాల్లో హబ్సిగూడ డివిజన్ లోని శ్రీనివాసపురం వెంకట్ రెడ్డి నగర్ వాసవి నగర్ లలో ఎర్పాటుచేసిన గణపతి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మండప నిర్వహకులు కార్పొరేటర్ ను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి వెంకట్ రెడ్డి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారం వెంకటేష్ గుప్తా,సౌడం మహేష్ ఎండపల్లి మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అనిల్ జన్మదిన వేడుకల్లో జర్నలిస్టులు పాల్గొనాలి



ఆలేరు సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం) టి యు డబ్ల్యూ జే హెచ్ 143 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు జూకంటి అనిల్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన స్వగ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయనున్నట్లు టి యు డబ్ల్యూ జే హెచ్ 143 ఆలేరు మండల అధ్యక్షుడు జి.మహేందర్ తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో జర్నలిస్టులు,మిత్రులు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అన్నదాతకు సత్కారం

ఆలేరు సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం) ఆలేరు మున్సిపల్ పరిధిలోని చాముండేశ్వరి వీధిలో చాముండేశ్వరి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంలో అన్నదాతలు సీస మహేశ్వరి%-%ప్రభాకర్,సీస శృతి%-%భువనేష్ లు భక్తులకు అన్నదానం చేశారు.అనంతరం అన్నదాతలతో పాటు ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు బేతి రాములు,జింకల రామకృష్ణ యాదవ్ లను కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చాముండేశ్వరి యూత్ కమిటీ ఆర్గనైజర్లు పంతం కృష్ణ,సుతారి శ్రీపతి బాబు,పంతం సంతోష్ కుమార్,గాండ్ల సంపత్,జనగాం మహేష్,గాండ్ల శ్రీకాంత్,ఏలుగల పాండు,గాండ్ల వెంకట సాయి,మాడిశెట్టి సాయికుమార్,మణికొండ భాను ప్రసాద్,పంతం సాయి శివనాథ్,జనగాం సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో విగ్నేశ్వరుని పూజలో పాల్గొన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**- చిల్కానగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం) గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో చిల్కానగర్ ఉప్పల్ డివిజన్లలో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఆయుర్ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు,ఈ ఈ హరిలాల్, డీ ఈ వెన్నెల గౌడ్ ఏఈలు జిహెచ్ఎంసి సిబ్బంది,కాంట్రాక్టర్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బుద్ధం శ్రీనివాస్ ,యాదవ్, శ్యామ్ ,బాలు, బంటి వినాయక మండప నిర్వాహకులు అసోసియేషన్ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పై ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేత






ఇల్లంతకుంట సెప్టెంబర్ 03(నిజం చెపుతాం) తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు వర్కోల్ మల్లయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు బైఠాయించి ధర్నా చేపట్టారు. కార్మికుల సమస్యల పై ఎంపీడీఓ శశికళ మండల పరిషత్ అధికారీ.కి వినతి పత్రాన్ని అందజేసి వారి సమస్యలు తీర్చాలంటూ కోరారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది కి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 నీ సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి బకాయి వేతనాలు చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వార వేతనాలు చెల్లించాలని.రాష్ట ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,గణపతి నిమర్జనం.దేవి నవరాత్రులు సందర్భంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం 20లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని అదనపు పనికి అదనపు వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల 1తారీకు లేదా 5 తేదీ వరకు గ్రీన్ ఛానల్ ద్వార వేతనాలు చెల్లించాలని ఇతర సమస్యలు ఉన్న అధికారులు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సావణ పెల్లి రాములుబిగుళ్ళ అశోక్ .కాసర్ల బాబు.బత్తుల ఎల్లయ్య.జుట్టు గీత.మచ్చ బాలయ్య.రథం నాగయ్యా.పండుగ రమేష్.మచ్చ జ్యోతి.దుబ్బ పద్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న ఐతగోని వెంకన్న గౌడ్



నకిరేకల్ సెప్టెంబర్ 3, (నిజం చెపుతాం): శాలిగౌరారం మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.మండల పరిధిలో ని మనిమద్దె గ్రామం లోని గ్రామ పంచాయతీ దగ్గర గల శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక మండపం దగ్గర బుధవారం అన్నప్రసాద దాత అంకర్ల పున్నమి నాగు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని వెంకన్న గౌడ్ ముఖ్య అతిధి గా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కలిగి ఉండాలని, గణేషుని దయ వలన మనిమద్దె గ్రామం తో పాటు మండల ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెంకన్న, రామచంద్రయ్య, మారోజు కుమారస్వామి, నాగేష్,పరమేష్, బస్వ రాజు,గణేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షనుల పంపిణీ పై,శిక్షణ





రామగుండం సెప్టెంబర్ 3, (నిజం న్యూస్) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-పెద్దపల్లి జిల్లా, తేది:03.09.2025 బుధవారం రోజున, సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ నందు చేయూత పెన్షన్ల పంపిణీ పై జిల్లాలోని సమస్త మున్సిపల్ కమీషనర్లకు,సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు,సమస్త మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లకు,సమస్త పంచాయతీ సెక్రేటరీలకు మరియు ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్.ఆర్.ఎస్) పోస్టల్ పెన్షన్లు పంపిణీ చేయు పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఒక రోజు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమములో వివిధ రకాల పెన్షన్ల మంజూరి లో..పాటించవలసిన నియమ నిబంధనలు అర్హతలు మరియు పంపిణీ పై సెర్ప్ చేయత విభాగం డైరెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వార వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. సెర్ప్ చేయూత పెన్షన్ విభాగం డైరెక్టర్ గోపాల్ రావ్,సెర్ప్ చేయూత పెన్షన్ విభాగం ఏ.పి.యం, పెద్దపల్లి జిల్లా అధనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ),జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గారు,అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ గారు,చేయూత పెన్షన్ ఏ.పి.యం సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలి



తొర్రూరు సెప్టెంబర్ 03 (నిజం చెప్పుతాం) పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలని డిస్టిక్ జీఎల్టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు.బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో ఫాస్ట్ ప్రెసిడెంట్,డిస్టిక్ సోసియో మెడికల్ అసిస్టెన్స్ ఫర్ టీనేజ్ గర్ల్స్ మెంబర్ లయన్ వజినపల్లి శైలజ పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గరుత్మంతునికి వెండి కిరీటం అందజేసి, పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ లో అల్పాహార వితరణ, వావిలాల యూపిపిఎస్ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా తరుణి సభ్యులు వారి పుట్టినరోజు, పెళ్లిరోజున పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, సమాజంలో అవసరార్థులు ఎక్కడ ఉన్నా వారికి వీలైనంతవరకు ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారని,పుట్టినరోజు జరుపుకుంటున్న శైలజతో కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్,జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప,లయన్ ఉమా రెడ్డి, డాక్టర్లు గిరి ప్రసాద్, శంకర్, మిరాజ్, ప్రియాంక, నందన,సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జడ్చర్ల సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని త్రిశూల్ నగర్ యువజన సంఘం ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమమును ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి . మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెరుమాళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో త్రిశూల్ నగర్ యువజన సంఘం సభ్యులు బిఆర్ఎస్ నాయకులు పరమటయ్య తదితరులు పాల్గొన్నారు

# గోల్డ్ స్మిత్ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**- సేవా కార్యక్రమాలకు ఆదర్శం**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 03 నిజం న్యూస్ మహబూబాద్ జిల్లా, మరిపెడ మండలం, రామ విలాస్ సందులోని గోల్డ్ స్మిత్ సంఘం, గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం నాడు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం లక్ష్యం మరియు నిర్వహణ సంఘం సభ్యులు తమ వృత్తిపరమైన బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుపెట్టుకొని, ఈ మహా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ స్ఫూర్తిని, ఐక్యతను కూడా చాటి చెప్పారు. సంఘం సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి, అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.దాతల సహకారం ఈ కార్యక్రమానికి స్థానిక దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందించారు. గోల్డ్ స్మిత్ (సూనర్) సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం సమాజంలోని ఇతర వర్గాలకు మరియు సంస్థలకు ఒక స్ఫూర్తినిస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న సునార్ సంఘం సభ్యులు మాలి బాలాజీ,మాలి ప్రతాప్ సింగ్, మాలి రాంసింగ్,గోగునాథ్ దౌలత్ రామ్,మునావర్ నాగేశ్వరరావు, మాలి చరణ్ సింగ్,గోగునాథ్ గోపి, మాండన్ కరణ్ సింగ్,మౌర్య పరమేష్,మునావర్ అనిల్,తునగర్ గోపి,తునగర్ సైదులు,తునగర్ తులసి,మాలి గణేష్,మౌర్య రాజా, దాసరోజ్ రమేష్,గోగునాథ్ రాజు, తునగర్ విజయ్,తునగర్ కళ్యాణ్, మాలి విజయ్,మౌర్య యాకుబ్, మౌర్య సందీప్,తునగర్ సాయి తేజ, తునగర్ జశ్వంత్,మునావర్ రవి, మౌర్య చిన్న,ఆడానియా అశోక్, మాండన్ మహేందర్,మునావర్ శేషు సింగ్,గోగునాథ్ అరవింద్,మౌర్య స్వామి,పప్పు సింగ్,మహిళా భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

# బిఆర్ఎస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

**- గెలిచి చూపెడతా, మాజీ సర్పంచ్ బాలునాయక్ వెల్లడి.**

గార్ల, సెప్టెంబర్ 3, నిజం న్యూస్: -నేను తెలంగాణ మలిదశ ఉద్యమంలో పోరాటాలు చేసిన వాడిని, అనేకసార్లు సర్పంచ్ గా ఎంపీటీసీగా సర్పంచ్ గా పోటీ చేశాను. సర్పంచ్ గా గెలిచి ప్రజలతో చెప్పలేనని మన్ననలు పొందాను. వచ్చే స్థానిక ఎన్నికల్లో గార్ల మండల జడ్పీటీసీగా పార్టీ తరఫున టికెట్ ఇస్తే పోటీ చేసి గెలిచి పార్టీకి అంకితం చేస్తానని గార్ల మండల చిన్న బంజర మాజీ సర్పంచ్ బాలునాయక్ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం బిఆర్ఎస్ అధినేత హరిప్రియ నాయక్ కు, బాలునాయక్ తెలిపారు.



# కొత్తపేటలో శ్రీ దివ్య ఫెర్టిలైజర్ షాప్ సీజ్...

బయ్యారం:సెప్టెంబర్. 03. (నిజం చెపుతాం)బయ్యారం మండలంలో కొత్తపేట గ్రామ పంచాయతీలో శ్రీ దివ్య ఫెర్టిలైజర్ దుకాణాన్ని సీజ్ చేసినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి రాంజీ ఒక ప్రకటనలో తెలిపారు.షాపు నిర్వాహకుడు శేఖర్ 115 బస్తాల యూరియాని నిలువ చేసి ఎక్కువ ధరలకు అక్రమంగా విక్రయించగా విషయం తెలుసుకున్న అధికారులు కేసు నమోదు చేసి,లైసెన్స్ రద్దు చేస్తున్నట్టు బుధవారం తెలిపారు.ఎరువుల చట్టానికి విరుద్ధంగా వ్యవహరించారని అధికారులు విచారణలో తెలిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట ఏఈఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హరే కృష్ణ మూవ్మెంట్-సుభోజనం కార్యక్రమం



కాకినాడ, సెప్టెంబర్ 3 (నిజం ప్రతినిధి): జి జి హ్ ( ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ) లోగత 10 సంవత్సరముల నుంచి హరే కృష్ణ మూవ్మెంట్ %డ% టచ్ స్టోన్ చారిటీస్ వారి ఆధ్వర్యంలో జి జి హ్ నందు రోగి సహాకుల సౌకర్యాదం మధ్యాహ్న భోజన మరియు రాత్రి భోజన వితరణ చేయడం జరుగుతుంది.2016 లో రోగి సహాకుల సౌకర్యాదం జి జి హ్ కాకినాడలో 10 రూపాయలకు మధ్యాహ్న భోజన ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను తెలుసుకున్న దాతలు ఉచిత అన్నదానం కొరకు ప్రతి రోజు 550 మందికి సుభోజనము కొరకు విరాళం అందచేయడం తో ఈ కార్యక్రమమును ఉచితముగా మధ్యాహ్న మరియు రాత్రి పూటకూడా 300 మందికి ఇవ్వడం జరుగుతుంది. రోగి తోటి వచ్చు సహాకుల 2016 ముందు హాస్పిటల్ ప్రక్కన వున్నా హోటల్స్ లో రోజుకు ఒకరికి 100 నుంచి 150 రూపాయాలు ఖర్చు చేయడం తద్వారా వారి ఆర్థిక స్తోమతు లేనివారు ఈభంది పడే వారు. సుభోజనం ప్రారంభించిన తరువాత ఆ మిగిలిన అమౌంట్ ను మందులు కొరకు ఖర్చు చేయడం జరుగుతుంది అని రోగి సహాకులు తెలియ చేయడం జరిగింది. సుభోజనం కౌంటర్ లో రుచికరమైన , వేడివేడిగా ఇంటి భోజనం తిన గలుగుతున్నామని తెలియచేయుచున్నారు.10 సంవత్సరములలో సుభోజనం సెంటర్ సాధించిన కార్యక్రమాలు,20 లక్షల మందికి జి జి హ్ కాకినాడలో వితరణ చేయడం జరిగింది.రొండు పుటలు జి జి హ్ కాకినాడలో రోగి సహాకుల సహాయార్థం సుభోజనం పనిచేయుచుంది . ప్రతి రోజు సుమారు 850 మందికి భోజనం వితరణ.విశాఖపట్నం లో కేజీహెచ్ లో 2011 సుభోజనం ప్రారంభించి ఈ నేటికీ 40 లక్షల మందికి భోజనం అందచేయడం జరిగింది.కే జి హ్ ని స్ఫూర్తిగా తీసుకోని బాబా టాటా మెమోరియల్ హాస్పిటల్ లో జూన్ 2023 లో సుభోజనం ప్రారంభించడం జరిగింది.2018 లో విజయవాడ లో జి జి హ్ లో ప్రారంభించడం జరిగింది .2021 లో నెల్లూరు జి జి హ్ లో సుభోజనం ప్రారంభించడం జరిగింది.రాష్ట్రవ్యాప్తముగా 5 సుభోజనం కౌంటర్ల ద్వార 75 లక్షల మందిరోగి సహాకులకు భోజనం వితరణ చేయడం జరిగింది .ఈ కార్యక్రమమునకు ప్రేరణ బీ హరే కృష్ణ మూవ్మెంట్ వ్యవస్థాపక ఆచార్యులు శ్రీ శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభు పదాలు వారు తమ సంస్థ ఆశ్రమాలకు 10 మైళ్ళు దూరములో ఎవరు ఆకలితో వుందరాదు ,అయన ఆశయం మేరకు సుభోజనం ప్రారంభించడం జరిగింది.

# కన్నబాబుని పరామర్శించిన బాదం బాలకృష్ణ



కాకినాడ, సెప్టెంబర్ 3 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మాజీ మంత్రి కురసాల కన్నబాబు, తండ్రి కురసాల సత్యనారాయణ ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ చైర్మన్ బాదం బాలకృష్ణ, జనసేన నాయకులు చిక్కాల సుబ్బారావు, వైసిపి నాయకులు నందిపాటి అజయ్, తదితర రాజకీయ ప్రముఖులు బుధవారం కన్నబాబు నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించి, మాజీ మంత్రి కన్నబాబును ఆయన సోదరుడు కళ్యాణ్ కృష్ణ ను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితోనూ సరదాగా ఆప్యాయంగా పలకరించె పెద్దాయన లేకపోవడం బాధాకరమన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**- దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 3 :-దేవాలయం వీధి నందు వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు బుధవారం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ వెత్సా మురళి, డైరెక్టర్లు ప్రగలపాటి అరుణ్ కుమార్, చిరుకూరి శ్రీనివాసరావు, ఓలేటి సత్య, వంకాయల కృష్ణ, మందపాటి సూర్యనారాయణమూర్తి, చొడిపల్లి సత్యవతి, పంది లక్ష్మి, అటవ మధు శ్రీ, మాతా దీప్తి లచేత ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ సి ఎస్ నారాయణ మురళి, గ్రంధి నారాయణరావు (బాబ్జి), బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, పల్లా సురేష్ తదితరులు పాల్గున్నారు.

# ప్రణాళిక బద్ధంగా ధాన్యాన్ని సేకరించాలి





**- జేసీ రాహుల్ మీనా**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)సెప్టెంబర్3: -జిల్లాలో 2025-26 ఖరీఫ్ సీజను ధాన్యం సేకరణ ప్రక్రియను ప్రణాళికబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. 2025-26 ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ సన్నద్ధతలో భాగంగా అనుసరించాల్సిన విధానాలపై రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకార, ట్రాన్స్ పోర్ట్, సహకార, లీగల్ మెట్రాలజీ, భారత ఆహార సంస్థ అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యం సేకరణ కేంద్రాలు, సీఎంఆర్ రైస్, కనీస మద్దతు ధర, బ్యాంకు గ్యారంటీ, గోనె సంచులు, హామాలిలు వంటి అంశాలపై జేసీ అధికారులు, రైస్ మిల్లర్లతో చర్చించారు.ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. ఇందుకు రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, ట్రాన్స్ పోర్ట్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఈ- క్రాప్ నమోదుకు సంబంధించి 30 శాతం పూర్తయిందని సెప్టెంబర్ నెల చివరినాటికి జిల్లాలో నూరు శాతం ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను జేసీ ఆదేశించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధర, ధాన్యం సేకరణ ప్రక్రియపై ఎప్పటినుంచే విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 2025-26 ఖరీఫ్ సీజన్లో గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాకు రూ.2,89 (75 కేజీలకు రూ.956), సాధారణ రకం క్వింటాకు రూ.2,369 (75 కేజీలకు రూ.948) లుగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.క్షేత్రస్థాయిలోని ధాన్యం సేకరణ ప్రక్రియ వినియోగించే వే బ్రిడ్జిలను లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీలు చేయాలన్నారు. దానిని సేకరణ ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్కే) వారీగా రైస్ మిల్లులను అనుసంధానం చేసి, ఆర్ఎస్కే లలో అవసరాన్ని మేరకు గోనె సంచలనం అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు ఖరీఫ్ ధాన్యం సేకరణలో జిల్లా అధికార యంత్రం గానికి సహకరించాలని జేసీ ఈ సందర్భంగా మిల్లర్ల ప్రతినిధులను కోరారు.

# చింతపల్లి సోకాల్డ్ సర్పంచ్ కొల్లు పెద్ద కాపు అరాచకాలకు చెక్ పెట్టాలి...

**- కులాల మధ్య చిచ్చు.. పెచ్చు మీరుతున్న అగడాలు %-% పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు.**



కాకినాడ జిల్లా పెదపూడి మండలం చింతపల్లి గ్రామం నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 3 :-నాయకుడనే బిరుదు వేసుకున్నాడు కానీ, పని మాత్రం గ్యాంగ్ లీడర్ మాదిరిగా చేస్తున్నాడు. ప్రజల మధ్య శాంతి విత్తనాలు వేయాల్సిన సర్పంచ్%ొ% కులాల మధ్య కత్తి పెట్టి పోట్లాడమంటున్నాడు. ఇలాంటి నాయకులు ఉంటే గ్రామం అభివృద్ధి ఎక్కడి నుంచి వస్తుంది?" అంటూ తెలుగు జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు మండిపడ్డారు.బుధవారం పెదపూడి మండలం చింతపల్లి గ్రామంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి కొల్లి పెద్దకాపుపై విరుచుకుపడ్డారు."అరాచకానికే ప్రెసిడెంట్ అయినట్టున్నాడు"...2015లో మెడిశెట్టి సత్యనారాయణ 24 సెంట్ల స్థలం కొనుగోలు చేసి, పిల్లలకు బాగాలు చేసి ఇచ్చారని, గృహం నిర్మించారని వివరించారు. కానీ ఈ భూమిపైనే కొల్లి పెద్దకాపు 'సోకాల్డ్ ప్రెసిడెంట్' వేషం వేసుకుని అడ్డగోలుగా ఎస్సీ కుటుంబాలను రెచ్చగొట్టి దింపుతున్నాడని పెద్దింశెట్టి ఆరోపించారు."ఒక వైపు శాంతిని అమ్ముకుంటూ సర్కస్ చేస్తాడు%ొ% ఇంకో వైపు కులాల మధ్య అగ్నికి నూనె పోస్తాడు. అరాచకానికే ప్రెసిడెంట్ అయినట్టున్నాడు ఈ పెద్దకాపు!" అని ఆయన దూసుకెళ్లారు."కులరాజకీయాల కుంపట్లో కాలిపోతాడు""ఎస్సీ, బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టి దానికి ముఠాలు రెడీ చేయడం %-% ఇది నాయకత్వం కాదు, నేరగాడి స్వభావం. ఇలాంటి వారు ఎంత ఆడిపడినా, చివరికి ప్రజల కోపాగ్నిలో కాలిపోతారు." అని పెద్దింశెట్టి ఘాటు హెచ్చరిక జారీ చేశారు.అలాగే, "ప్రజలు ఇచ్చిన ఓట్లు ద్రోహానికి వాడుకుంటే, చివరికి ప్రజలే మీ సింహాసనాన్ని దహనం చేస్తారు. కొల్లి పెద్దకాపూ%ొ% నిన్ను కాపాడేది ఒక్క గ్యాంగ్ కాదు%ొ% చట్టం ఉందని గుర్తుంచుకో!" అని పంచ్ పేల్చారు."అవసరమైతే వీధులపైకి దిగుతాం"..."మెడిశెట్టి సత్యనారాయణను టార్గెట్ చేసి కుంపటి రాజేస్తున్న ఈ అరాచకాన్ని ఇక మేము సహించం. చట్టం కదలకపోతే, ప్రజా పోరాటం కదిలి కొల్లి పెద్దకాపు గూటిని నేలమట్టం చేస్తుంది. అవసరమైతే వీధులపైకి దిగుతాం%ొ% ఒకే ఒక్క నినాదం %-% అరాచకానికి చెక్, గ్రామానికి జస్టిస్ అని పెద్దింశెట్టి హెచ్చరించారు.శెట్టి బలాజీ సంఘం నాయకులు కూడా మాట్లాడుతూ, "గ్రామంలో చిచ్చు పెట్టే కొల్లి పెద్దకాపు చర్యలను ఖండిస్తున్నాం. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే మేమే పోరాట బాట ఎంచుకుంటాం" అని ఘాటుగా ప్రకటించారు.

# మియాపూర్‌లో యూనిస్పేస్ మెగా స్టోర్ ప్రారంభం







శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - నిర్మాణ సామగ్రి తయారీ సంస్థలలో ఒకటైన ఆపర్ణ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ (ఏఈఎల్), గృహ రూపకల్పన, నిర్మాణ పరిష్కారాల కోసం ఆసియాలోనే అతిపెద్ద అనుభవపూర్వక గమ్యస్థానంగా హైదరాబాద్ లోని మియాపూర్ లో యునిస్పేస్ మెగా స్టోర్ ను ప్రారంభించింది. అత్యాధునిక రెండు అంతస్తులలో 105,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రతిష్టాత్మక స్టోర్ ఒకే చోట అసమానమైన శ్రేణి విభాగ అవసరాలను తీర్చే ఉత్పత్తులను అందించడం ద్వారా రిటైల్ అనుభవాన్ని పునర్నిర్మాణాన్ని అందించినట్టు తెలిపారు.రెండు అంతస్తులలో విస్తరించి ఉన్న ఈ స్టోర్లో టైల్స్ , ఫ్లోరింగ్, శానిటరీవేర్, బాత్ ఫిట్టింగ్లు, మాడ్యులర్ కిచెన్లు, వార్డ్రోబ్లు, యుపివిసి మరియు అల్యూమినియం విండోస్, డోర్లు, ఎలక్ట్రికల్ మరియు లైటింగ్, ఉపకరణాలు.నిర్మాణ సామగ్రి, సాధనాలు, యంత్రాలు, అవుట్ డోర్ ఫర్నిచర్, ల్యాండ్ స్కేపింగ్ సొల్యూషన్లు మరియు మరిన్నింటితో సహా కేటగిరీ వారీగా డిస్ప్లే జోన్లు ఉన్నాయి.ఈ స్టోర్ లో ప్రత్యేకంగా నిలిచే అంశం దాని లీనమయ్యే విధానం నిపుణులైన ఇన్-హౌస్ డిజైన్ కన్సల్టెంట్ల బృందం మద్దతుతో వినియోగదారుల అనుసంధానతను మెరుగుపరచడానికి ఇంటరాక్టివ్ జోన్లు, సాంకేతిక ఆధారిత డిస్ప్లేలు , ఉత్పత్తి డెమో ప్రాంతాలు సృష్టించబడ్డాయి.మధ్యతరగతి కుటుంబాలకి అందుబాటులో ఉండే విధంగా మా స్టోర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ దిశగా పనిచేస్తుంది అని మేనేజింగ్ డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి





మాడ్గుల, సెప్టెంబర్ 03(నిజం చెపుతాం): మండలంలోని పూర్వపు గ్రామపంచాయతీల పరిధిలోబుధవారం బిజెపి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు,నాయకులు కాంగ్రెస్ మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.రెండు లక్షల రుణమాఫీ,వృద్ధాప్య పింఛన్లు, నిరుద్యోగ భృతి ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయలు,తులం బంగారం,తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు 2500 అమలు చేసి ప్రజల పట్ల అంకితభావం ఉందని నిరూపించుకోవాలని ధర్నా కార్యక్రమంలో నినదించారు. ధర్నా కార్యక్రమాలలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్,ఆర్కపల్లిలో దండు శ్రీనివాస్ గౌడ్, నర్సంపల్లిలో మండల బిజెపి అధ్యక్షులు పెద్దయ్య యాదవ్, దొడ్లపహాడులో మాజీ సర్పంచ్ నిరంజన్,మాడుగులలో మెట్టు శ్రీనివాస్ గౌడ్,ఇర్విన్ లో దామర్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో దొడ్ల పహాడ్ లో రాజు గౌడ్ వెంకటయ్య ముచ్చర్ల యాదయ్య గౌడ్ కొలుకులపల్లి లో సిరమోని జంగయ్య, గిరి శేఖర్ రమేష్ సంతోష్ శివా చారి జగన్, ఆర్కపల్లిలో కాసా పర్వతాలు జమలాపురం రామకిషన్ సీనియర్ నాయకులు ఆకుతోట జగన్మోహన్ గుప్తా లక్ష్మణాచారి ఇప్పాల యాదయ్య తోలు ప్రసాద్ బిక్కు సైదులు మాడుగులలో మల్లేష్ గౌడ్ మెట్టు శ్రీనివాస్ గౌడ్, నాగిళ్లలో భూత్ అధ్యక్షులు సాయిరాం గౌడ్ పట్నం సురేందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ బర్రె శ్రీశైలం వార్డు మెంబర్ ముత్యాలు రంగారెడ్డి జిల్లా దళిత మోర్చా మాజీ ఉపాధ్యక్షులు పల్లేటి జగన్, వీళ్ల మాదాసు వెంకటయ్య హరీష్ రెడ్డి గోపి చారి శేఖర్ శివ చారి కుబ్యతండాలో మాజీ ఉప సర్పంచ్ మంత్యా నాయక్ రమేష్ నాయక్, బ్రాహ్మణపల్లి లో గోరటి వెంకన్న పందుల వెంకటేష్, అందుగులలో శ్రీనివాస్ జీ పెంటయ్య వెంకటయ్య, అందుగులలో ద్రోణాచారి మధుసూదన్ రెడ్డి వివిధ గ్రామాలలో తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి



గరిడేపల్లి సెప్టెంబర్ 03 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల పరిసర ప్రాంతాల్లో గత ఐదు రోజులుగా దొంగతనాలు జరుగుతున్నాయి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ విజ్ఞప్తి చేశారు. తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు జరుగుతున్నందున, ఎవ్వరైనా కొత్త వ్యక్తులు (18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసు వారు) లేదా అనుమానాస్పదంగా తిరుగుతున్న వారు కనిపిస్తే వెంటనే డయల్ 100కి కాల్ చేసి వారి వివరాలు, వాహన నంబర్ పోలీసులకు తెలియజేయాలి. ఇంటిని విడిచి ఇతర ఊర్లకు వెళ్లాల్సి వస్తే ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లే ముందు ఇంట్లో బంగారం, వెండి ఆభరణాలు, డబ్బులు వదిలి పెట్టకుండా బ్యాంకుల్లో భద్రపరచుకోవాలి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించుకున్న ఇల్లు భద్రంగా ఉండేందుకు, కేవలం 10,000 నుండి 15,000 వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద ముప్పు నివారించుకోవచ్చు. దాచేపల్లి, మిర్యాలగూడ, సూర్యాపేట ప్రాంతాల్లో కూడా దొంగలు తిరుగుతున్నట్లుగా సమాచారం ఉందని పోలీసులు తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే పోలీసులకు తక్షణమే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే 8712686053 ఈ నెంబరుకు ఫోన్ చేయవలసిందిగా కోరారు.

# ముస్సిపాలిటీలో 9,10 వార్డులలో వనమోత్సవ కార్యక్రమం





**- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 3/నిజం చెపుతాం న్యూస్:100 రోజుల ప్రణాళిక కార్యక్రమం 94 వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 03.09.2025 బుధవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 09,10వ వార్డులలో తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %డ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 09,10వ వార్డులలో రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ . 09,10వ వార్డులలో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 09,10వ వార్డులలో రోడ్డుకి ఇరువైపుల మొక్కలు నాటడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా, ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# త్వరలోనే పంట నష్ట పరిహారం

తలమడుగు సెప్టెంబర్ 03 ( నిజం చెపుతాం ప్రతినిధి): తలమడుగు మండలం కజ్జర్ల రుయ్యాడి గ్రామాలలో భారీ వర్షాలకు వర్ద నష్టంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచారి బోత్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ నష్టపోయిన రైతులకు పార్టీ తరపున ముఖ్యమంత్రి నివేదిక అందించి త్వరలోనే న్యాయం చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని ప్రస్తుత పరిస్థితులను ఆడే గజేందర్ గారు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి గారికి తెలిపారు దాదాపుగా దాదాపుగా 4704 రైతుల 7వేల 484 ఎకరాలు, పంట నష్టపోయింది తెలిపారు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి గారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు అని తెలిపారు క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతులను కలిసి వారి పంట పొలాలను పరిశీలించి ధైర్యం చెప్పారు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ అధికారులు పక్కగా నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు మరియు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లను కూడా పరిశీలించి సంబంధిత శాఖ అధికారాలతో మాట్లాడారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి, త్వరగా మరమ్మతులు చేసే విధంగా చూస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరి వెంట మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గీమ్మ సంతోష్ లోక ప్రవీణ్ రెడ్డి దేరా కృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసి లో కమలాకర్. వెంకన్న యాదవ్ సి రమేష్ రెడ్డి గ్రామస్తులు శ్రీనివాస్ పూర్ణచందర్ తిరుపతి పోశెట్టి లోక ప్రవీణ్ రెడ్డి నిట్టెడి అశోక్ గాజుల సాంబశివు యూత్ కాంగ్రెస్ సాయికిరణ్ దివాకర్ వెంకట్ రెడ్డి తదితరులు



# పాపిరెడ్డి కాలనీలో బుజ్జి గణపతి పూజా కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్.





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో బి.ఆర్. ఎస్ సీనియర్ నాయకులు సాయినందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాపిరెడ్డి కాలనీ లో కొలువుదీరిన గణపతి పూజా కార్యక్రమం కు బి ఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.సాయి నందన్ ముదిరాజ్ ఘనంగా పూలతో వారికి స్వాగతం పలికి శాలువా తో సత్కరించి స్వామి వారి సన్నిధిలో అర్చక బృందం చే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ అందరికీ విఘ్నాలు తొలగించి ఆ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళల మీకు మీ కుటుంబ సభ్యులు తలపెట్టే కార్యాలలో విజయాలు సాధించాలని స్వామి వారిని కోరుకున్నాం అని తెలిపారు. అలాగే అద్భుతమైన స్వాగతం పలికిన సాయినందన్ ముదిరాజ్ మిత్ర బృందం కి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

# ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో గాంధీ విలువల ఆచరణీయత అనే అంశంపై విస్తృత ఉపన్యాసం,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)గాంధ్ఙ్న్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగష్టు 25 న డా.నాగసూరి వేణుగోపాల్ చే ప్రారంభించబడిన స్వల్పకాల సర్టిఫికెట్ కోర్సు విజయవంతంగా కొనసాగుతుంది. కళాశాల వివిధ విభాగాల ఆచార్యులు ఈ కోర్సులో స్వచ్ఛందంగా తమ విభాగాల అంశాలపై తరగతులు నిర్వహిస్తున్నారు. కోర్సు ప్రణాళికలో భాగంగా నేటి తరగతిని ప్రముఖ గాంధేయవాది రాజనీతి శాస్త్ర అధ్యాపకులు, చేనేత సంఘాల జాతీయ సంఘం మాజీ సభ్యులు సంఘమిత్ర పబ్లికేషన్స్ అధినేత తడక యాదగిరి నిర్వహించారు. ఆధునిక కాలంలో గాంధీ విలువల ఆచరణీయత అనే అంశం పై విస్తృత ఉపన్యాసం చేశారు సత్యశీలత సేవాపరాయణత, స్వయం ఉపాధి, శాంతికాముకత, సాదాసీదా జీవనం, సర్వభూత దయ వంటి ఎన్నో అంశాలు నేటికీ అనుసరించ తగినవని వారు పేర్కొన్నారు.ప్రసంగం అనంతరం వారిని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, కోర్సు సమన్వయ కర్త ఎన్ఎస్ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, శ్రీచపి విజయ్ కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు. వారు రచించిన భూదానోద్యమం- గాంధేయవాదం పుస్తకాలను కోర్సులో భాగస్వాములైన వాలంటీర్లకి అందజేశారు.

# గణనాథుని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజంచెపుతాం)గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రామంతపూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా నీ కమిటీ వారు ఘనంగా సన్మానించి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అర్జున్, మాజీ అధ్యక్షులు జంగయ్య, సంఘం సభ్యులు నరేష్, జంగయ్య, ముత్యాల పాండు బిజెపి నాయకులు శైలేందర్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

